

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు నంద్యాల
సోమవారం| 18 ఆగస్టు 2025
పేజీలు 8





## వర్షం మిగిల్చిన నష్టం
# రైతన్నల కంట కన్నీరు

- 600 ఎకరాల దాకా నీట మునిగిన పంట
- చెలిమిళ్లలో నేలకొరిగిన మొక్కజొన్న



ఇస్కాల గ్రామంలో నీట మునిగిన మొక్కజొన్న

**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండల కేంద్రంలో దాదాపు ఆరు రోజుల నుంచి కురిసిన భారీ వర్షాలు రైతులకు తీరని నష్టం మిగిల్చాయి. అల్పపీడన ప్రభావం, నైరుతి రుతు పవనాల కారణంగా గత ఆరు రోజులుగా వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. భారీ వర్షాల కారణంగా పెద్ద మొత్తంలో పంటలకు నష్టం వాటిల్లింది. వర్షాల కారణంగా నాట్ల దశలో ఉన్న వరి వరదల్లో కొట్టుకుపోగా, పెరుగుతున్న మొక్కజొన్న పంట నీటమునిగింది. ఈ సంవత్సరం వర్షాకాలం సీజన్ ప్రారంభమైన నాటి నుంచి వర్షాలు లేక రైతులు ఇబ్బంది పడ్డ విషయం తెలిసిందే గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షానికి చెలిమిళ్ళ, పాములపాడు,ఇస్కాల, గ్రామాలలోని సుద్ద వాగు భవనాసి ఎద్దులంక వాగులు ఉధృతంగా ప్రవహించడంతో పంట పొలాల్లో నీరు చేరి దాదాపు 600 ఎకరాలు దాకా నష్టం వాటిల్లిందని రైతులు అంచనా వేస్తున్నారు. రాయలసీమలో ఇంకా మూడు రోజులు భారీ వర్షాలు ఉన్నాయంటూ వాతావరణ శాఖ చెప్పడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు .ప్రభుత్వం పంట పొలాలను సందర్శించి నష్టపరిహారం అందించాలని లేకుంటే రైతులు అప్పుల ఊబిలో కురుకపోదామని రైతులు వాపోతున్నారు.

మిగతా 2లో

**నిన్నటి దాకా వానల్కు కురవాలి వాన దేవుడా, పంటలు పండాలి వాన దేవుడా అని వరుణుడిని వేడుకున్న రైతన్న ఇప్పుడు వానలు వద్దు వాన దేవుడా, ఇక వర్షించడం ఆపేయ్ వాన దేవుడా అని పాడుకుంటున్నారు. పదిహేను రోజులుగా ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు రైతుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి.**

- వరుస వర్షాలతో నష్టపోతున్న రైతన్నలు
- పంట పొలాల్లో నిలిచిపోయిన వర్షపునీరు
- మొలకదశలోనే కుళ్లిపోతున్న పంటలు
- ఆదుకునే హస్తం కోసం ఎదురుచూస్తున్న రైతులు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** ఆగకుండా కురుస్తున్న వర్షాలకు రైతన్న తీవ్రంగా నష్టపోయే పరిస్థితి తలెత్తింది. ఈ ఏడాది పచ్చి కరవు రైతన్నను కాటేయబోతుందేమోనన్న ఆందోళన కనిపిస్తోంది. కరవు కాట కాలకు పెట్టింది పేరైన కర్నూలు జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో ఆగస్టు నెలలో కురుస్తున్న వర్షాలు రైతన్న నడ్డివిరిచేస్తున్నాయి. అల్పపీడన ప్రభావం ఉమ్మడి జిల్లా రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది.పది రోజులుగా కరుస్తున్న వరుస వర్షాలు రైతన్న నడ్డి విరిచేసాయి.

మిగతా 2లో



# కాటేయనున్న పచ్చి కరవు



నేలకొరిగిన పంటను చూపిస్తున్న రైతు

# పీకలబెట్టా గ్రామ వాసులకు పుట్టేడు కష్టాలు..!!

- రైల్వే పట్టాలు దాటితేనే ఊరు చేరేది..!
- లేదంటే 2కి.మీ చుట్టూ తిరిగి రావాల్సిందే..!
- రైల్వే గేటు ఏర్పాటు కోసం రైల్వే అధికారులకు,మంత్రులకు గ్రామస్తుల వినతులు
- పట్టించుకోని రైల్వే అధికారులు ప్రజాప్రతినిధులు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని పీకలబెట్టా గ్రామం నుండి ఇతర గ్రామాలకు వెళ్లడానికి రైల్వే పట్టాలు దాటి వెళ్లాల్సి వస్తుందని ,రైల్వే పట్టాల వద్ద రైల్వే గేటు లేనందున రైలు పట్టాలు దాటడానికి ఇబ్బందులు పడుతున్నామని పీకలబెట్ట గ్రామవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వారు తెలిపిన వివరాల మేరకు.. పీకలబెట్టా గ్రామవాసులకు రైల్వే గేటు లేకపోవడంతోతమగ్రామ ప్రజలు గ్రామం నుండి ఇతరత్రా పనులు మీద వెళ్ళలన్న రైల్వే పట్టాలు పైనే ప్రయాణం తప్పడం లేదని అంతే కాకుండ రైలు పట్టాల పై రైల్వే గేటు లేకపోవడం వలన తమకు పుట్టేడు కష్టాలు తప్పడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామ జనాభా మొత్తం రెండు వేలకు పైగా జనాభా ఉందని తెలిపారు.తమ గ్రామంలో ఎవరికైనా ఏ చిన్న సమస్య వచ్చినా

మిగతా 2లో





## ఇస్కాన్ ఆలయంలో
# ప్రత్యేక పూజలు

-పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ.వెంకటేష్



2లో

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న టీజీ.వెంకటేష్

సూర్య www.suryaa.com
సోమవారం | 18 ఆగస్టు 2025

# కాటేయనున్న పచ్చి కరవు

(మొదటి పేజి తరువాయి)

ఆగస్టు నెలలో సాధారణ వర్షాలకు మించి భారీ వర్షాలు కురిసాయి. దీంతో పంట పొలాల్లో వర్షపు నీరు నిలిచిపోయింది. మొలక దశలోనే పంటలు కుళ్లిపోయే దారుణ పరిస్థితి కనిపిస్తోంది. కర్నూలు జిల్లాలో ఆగస్టు నెలలో 30శాతానికి పైగా అధిక వర్షపాతం నమోదైంది. కొన్ని మండలాల్లో సగటు కంటే తక్కువగా వర్షం కురిసింది. కర్నూలు జిల్లాలో దాదాపు అన్ని మండలాల్లో సాధారణ వర్షపాతం కంటే అధిక వర్షపాతం నమోదు కాగా, నంద్యాల జిల్లాలో కొన్ని మండలాల్లో తక్కువ వర్షపాతం నమోదైంది. అయితే, అధిక వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేరు శనగ రైతులు అధిక వర్షాలతో నష్టపోతున్నారు. ఆరుగాలం కష్టించి చేతికొచ్చిన వేరుశ నగ పంటను మార్కెట్‌కు తరలించిన రైతులు ఎడతెరిపి లేని వర్షాలతో పంటను కాపాడుకొనేందుకు నానా కష్టాలు పడుతున్నారు. ఆదోని మార్కెట్ యార్డుకు వేరుశనగ దిగుబడులను తరలించిన రైతులు వర్షపునీటిలో పంట కొట్టుకుపోకుండా కాపాడుకునేందుకు నీటి ప్రవాహానికి అడ్డంగా పడుకున్న వీడియోలు వైరల్ అవు తున్నాయి. రైతన్న కష్టం చూసిన వారి కంట అవి కన్నీరు పెట్టిస్తున్నాయి. నంద్యాల జిల్లాలో అత్యధికంగా పండించే వరి నారు దశలోనే వర్షపునీటిలో కొట్టుకుపోయింది. వేలాది ఎకరాల్లో రైతులకు తీరని నష్టం వాటిల్లింది. పంట చేలలో నిలిచిపోయిన వరదనీటిని బయటకు తరలించడం ఎలాగో తెలియక రైతన్న గందరగోళంలో పడ్డారు. మొలక దశలోనే ఉన్న పంటలను కాపాడుకునేందుకు చేలల్లో నిలిచిపోయిన నీటిని బయటకు తరలించడంతోపాటు సస్యరక్షణ చర్యలను తీసుకోవాలంటూ వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచిస్తున్నా ఆగకుండా వర్షాలు కురుస్తుండగా ఆ పని ఎలా చేయాలో తెలియక రైతులు ఆయోమయంలో పడ్డారు. నంద్యాల జిల్లా మహానంది మండలంలో అరటి తోటలకు ఈ వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లింది. మొక్కజొన్న పంటకు కూడా తీవ్ర నష్టం వాటిల్లింది. పండ్ల తోటలపై కూడా భారీ వర్షాల ప్రభావం కనిపిస్తోంది. చేతికొచ్చిన పంటలు కూడా కుళ్లిపోతుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. భారీ వర్షాలతో నష్టపోతున్న రైతన్నను తక్షణం ఆదుకునేందుకు అధికార యంత్రాంగం చొరవ చూపించకపోతే ఈ ఏడాది తీవ్ర నష్టం ఎదుర్కోక తప్పకపోవచ్చు.

# ఇస్కాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

**కర్నూలు కల్చరల్, మేజర్ న్యూస్ :** కర్నూలు నగరంలోని కిడ్స్ వరల్డ్ ఎదురుగా ఉన్న ఇస్కాన్ ఆలయంలో నిర్వహిస్తున్న కృష్ణాష్టమి వేడుకలకు మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణాష్టమి పురస్కరించుకొని ప్రత్యేక భవద్గీత పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించినట్టుగా ఆలయ నిర్వాహకులు తెలిపారు. దర్శనం కోసం ఆలయానికి వచ్చిన మాజీ రాజ్యసభ సభ్యులు వెంకటేష్ కు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు చేయించడంతోపాటు ఆయనను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఇస్కాన్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఎక్కడ ప్రకృతి వైపరీత్యాల సంభవించిన ఇస్కాన్ వారు ముందుండి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ మానవతా దృకృథాన్ని ప్రపం చానికి చాటి చెప్తున్నారనీ అన్నారు. నిత్యం భవద్గీతను ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతంగా తీర్చిదిద్దేందుకు ఇస్కాన్ సభ్యులు చేస్తున్నటువంటి కృషి అభినం దనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, స్వామీజీ రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని కాపాడిన కానిస్టేబుల్


పిల్లవాడిని కుటుంబ సభ్యులకు అందజేస్తున్న పోలీసులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ ప్రాంతానికి చెందిన రాజు అనే వ్యక్తి త న కుటుంబ సభ్యులతో కలిసి మహానంది దేవాలయానికి దర్శన నిమిత్తం ఆదివారం వచ్చాడు. ఒక సంవత్సరం వయస్సు ఉన్న పిల్లవాడు కారులో నిద్రపోతుండగా ఇద్దరు కుటుంబ సభ్యులు అక్కడ ఉండగా మిగితా వారు దర్శన నిమిత్తం వెళ్లారు. కారు వద్ద ఉన్నవారు గుడి పరిసరాలను చూసేందుకు వెళ్లగా పిల్లవాడు నిద్రలేచి ఏడుస్తుండగా అది గమనించిన స్థానికులు అటుగా వెళ్తున్న కానిస్టేబుల్ చంద్రశేఖర్‌కు సమాచారం ఇచ్చారు. కానిస్టేబుల్ చంద్రశేఖర్ ఎస్సై సూచనల మేరకు కారు సైడ్ అద్దం పగలగొట్టి పిల్లవాడిని కారులో నుంచి బయటకు తీశారు. కానిస్టేబుల్‌ను పలువురు అభినందించారు.

# ఘనంగా శ్రీక్రిష్ణాష్టమి వేడుకలు

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** మండల పరిధిలోని క్రిష్టిపాడు గ్రామంలో ఆదివారం శ్రీ క్రిష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి తెల్లవారు జామున అర్చకుడు వీరభద్రశర్మ ఆధ్వర్యంలో పంచామృతంతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తాదులకు మహామంగళ హారతి ఇచ్చారు. అనంతరం సి. చెన్నకేశవస్వామి దేవాలయం నుండి గ్రామంలోని పురవీధుల గుండా శ్రీకృష్ణుడి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా నిర్వహించారు. శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయంలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం భజన కార్యక్రమం నిర్వహించి స్వామి ఊరేగింపులో పాల్గొన్న వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో శ్రీకృష్ణ కమిటి పరంధాముడు, గోవిందు, నాగేశ్వర రెడ్డి, వెంకట్ రెడ్డి, నడిపి సుబ్బరాయుడు, శ్రీకాంత్, హుసేన్‌సా, చిన్న గుర్రన్న, అర్చకుడు వీరభద్ర శర్మ, గ్రామ ప్రజలు, భక్తాదులు పాల్గొన్నారు.



# వర్షం మిగిల్చిన నష్టం..రైతన్నల కంట కన్నీరు

(మొదటి పేజి తరువాయి)


చెలిమిళ్ళ సర్పంచ్ కోట్ల చంద్రారెడ్డి

**వర్షాల వల్ల తీవ్ర నష్టం వాటిల్లింది ప్రభుత్వమే రైతులను ఆదుకోవాలి..చెలిమిళ్ళ సర్పంచ్ కోట్ల చంద్రారెడ్డి :** చెలిమిళ్ళ గ్రామంలో గత ఆరు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల గ్రామంలోని దాదాపు వందల ఎకరాల్లో వర్షపునీరు నిలబడి పంటలు నాశనమైయ్యాయని, రైతుల పొలాలను వ్యవసాయాధికారులు పరిశీలించి ప్రభుత్వ దృష్టికి తెలియజేసి రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని, వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకొనేలా చర్యలు తీసుకోవాలొని కోరుతున్నామన్నారు.

**వర్షాల వల్ల నష్టపోయిన రైతుల సమస్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళుతాం.. :** గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల వర్షపునీరు పొలాల్లో నిలబడి పంటలు చెడిపోయాయాని,దీని వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షం వల్ల నష్టపోయిన రైతుల గురించి నియోజకవర్గ ఎమ్మెల్యే దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులు నష్టపోయిన విషయాన్ని తెలియజేస్తామన్నారు.


ఆదినారాయణ మాజీ సర్పంచ్ చెలిమిళ్ళ

# పీకలబెట్టా గ్రామ వాసులకు పుట్టేడు కష్టాలు..!!

(మొదటి పేజి తరువాయి)

ఇతరత్రా పనులు మీద ఎక్కడైనా వెళ్లి రావాలన్నా రైలు పట్టాలు దాటే తమ గ్రామానికి చేరుకోవాల్సిందేనని తెలిపారు. అదే విధంగా నిత్యావసర వస్తువుల కొనుగోలు చేసేందుకు, వైద్యం పరంగా పట్టణాలకు వెళ్లాలన్న, పండిన పంట ఉత్పత్తులను ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు తీసుకెళ్ళాలన్న భయం..భయంగా రైలు పట్టాలు దాటి వెళ్లాలి లేదా రెండు కిలోమీటర్ల దూరం కాలినడకన లేదా మోటర్ బైక్‌లు, ట్రాక్టర్‌ల ద్వారా వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొందని వారు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్యం కోసం వెళ్ళలన్న ఉదయం రైల్వే పట్టాలు దాటి అక్కడ నుంచి కోసిగి, ఆదోని పట్టణాలకు వెళ్లి తిరిగి సాయంత్రం కల్లా తమ గ్రామానికి చేరుకోవాల్సిందేనని చీకటి పడిందంటే చుట్టూ రెండు కి.మీ పాదయాత్రగా రావాలని తెలిపారు.గతంలో ఎంతో మంది రైలు వస్తుందని తెలియక తమ ప్రాణాలు కోల్పోయిన సన్నివేశాలు లేకపోలేదని అన్నారు. గ్రామంలో ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొన్నాలన్న పాఠశాల గ్రామ సచివాలయం ఉద్యోగులు భయపడుతూనే రైల్వే పట్టాలు దాటుతూ తమ విధులను నిర్వర్తిస్తున్నట్లు వారు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో గ్రామంలో పాల్గొన్న రాజకీయ నాయకులు అటు ప్రభుత్వ ఉద్యోగులు తమ ప్రచారాలను ముగించుకొని అవే రైలుపట్టాలను దాటుకొని వెళ్లిపోతున్నారు.. తప్ప.. గ్రామస్తులు రైలు పట్టాలు దాటడానికి ఎన్ని కష్టాలు పడుతున్నారంటూ ఆలోచన చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల తమ గ్రామానికి రైల్వే గేటు ఏర్పాటు కోసం అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలు మార్లు వినతి పత్రాలు అందజేశామని,అలాగే రైల్వే మంత్రికి కూడా వినతిపత్రాలు అందజేశామని తెలిపారు.ఎన్ని వినతిపత్రాలు అందజేసిన రాజకీయ నాయకులు,అధికారులు తమ పనులను ముగించుకొని వెళ్లిపోతున్నారే తప్ప ..తమ సమస్యను పరిష్కరించడం లేదని ప్రభుత్వాలు ఎన్ని మారినా ..తమ సమస్యకు మాత్రం పరిష్కారం కావడం లేదని తెలిపారు. కనీసం కూటమి ప్రభుత్వంలోనైనా తమ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నామన్నారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమ గ్రామం వద్ద రైల్వే గేటు ఏర్పాటు చేసి తమ ప్రాణాలను కాపాడాలని కోరతున్నామన్నారు.

# కలిసిన మరవలేని స్నేహం.. వెల్లివిరిసిన ఆనందం

**-నెహ్రూ మెమోరియల్ మునిసిపల్ హైస్కూల్లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** చిన్నప్పుడు ఒకేచోట కలిసి చదువుకున్నారు, అరుచుకున్నారు.. కలిసి ఆడుకున్నారు, పాడుకున్నారు ఒకరిని ఒకరు కొట్టుకున్నారు. అయితేనేం మంచి స్నేహితులయ్యారు. ఆ తర్వాత పైచదువుల కోసం,ఉద్యోగాల కోసం బ్రతుకుతెరువు కోసమని ఇన్నాళ్లు ఎక్కడెక్కడో స్థిరపడిపోయారు. అయితే మూడు దశాబ్దాల సుధీర్ఘ కాలం తర్వాత మళ్ళీ ఒకేచోట కలిశారు. ఆనాటి ఆ మధుర స్నేహానికి ఆదివారం ఆదోని పట్టణంలోని 'నెహ్రూ మెమోరియల్ మునిసిపల్ హై స్కూల్' వేదిక అయ్యింది. ఇదే హైస్కూల్ 1991-92 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. 33 సంవత్సరాల తర్వాత ఒకే దగ్గర అందరూ కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండాపోయాయి. పాఠశాలలో విద్యను అభ్యసించినప్పటి మధురస్మృతులను, తీపిజ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అందరితో కలిసి మళ్ళీ ఈ రోజు ఇక్కడ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని భావోద్వేగానికి గురయ్యారు. ఈ సమ్మేళనం మనందరికీ ఒక గొప్ప అవకాశం కల్పించిందని, ఒకరికొకరు అనుభవాలు పంచుకుని భవిష్యత్తులో స్నేహాను బంధాలను పునరుద్ధరించుకోవడానికి ఇది ఒక వేదికయ్యిందని తమ ఆనందాన్ని పంచుకున్నారు. తమకు చదువునిచ్చిన నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్లో పూర్వ విద్యార్థులు ఓపెన్ స్టేజ్ (బహిరంగ వేదిక)ను తమ సొంత ఖర్చులతో నిర్మించి తమ కృతజ్ఞతను ఘనంగా చాటుకున్నారు. ఈ సందర్భంగా అప్పుడు తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయుడు రామకృష్ణ శర్మని విద్యార్థులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఫయాజ్ ఉపాధ్యాయులు శంకర్ నాయక్, సునీల్, పూర్వపు విద్యార్థులు హరి, గురు ప్రసాద్, ప్రకాష్, వడ్డే కృష్ణ, దుర్గప్ప, కృష్ణమూర్తి, శీను, విజయ్, వేమన్న, వెంకటేశ్వర్లు, శంకరయ్య, తిమోతి, సర్వోత్తమ రెడ్డి, గిరిబాబు, సత్యనారాయణ, జమీర్ బాషా, షేక్షావలి, లక్ష్మీ నారాయణ, ఉజ్వల్, రాఘవేంద్ర నారాయణ, మంగమ్మ, కళావతి, విజయలక్ష్మి, సంతోషి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్ 1991-92 బ్యాచ్ విద్యార్థులు

# వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- నంద్యాల కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**
**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఈదురు గాలులు, ఒక మోస్తాదు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించినట్లు తెలిపారు. ఈ మేరకు వర్షాల సహాయక చర్యల నిమిత్తం కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబరు 08514-293903 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. అలాగే ఆర్డీఓ, తహశీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. నదులు, వంకలు పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువులు, కాలువలకు గండ్లు పడే అవకాశం ఉన్నందున జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారు లకు తెలిపారు. రైతులు ధాన్యం, పశు సంపదను సురక్షితంగా కాపాడుకునేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని తెలిపారు. ప్రమాదకరంగా నీరు ప్రవహించే కల్వర్టుల వద్ద వాహన రాకపోకలు నియంత్రించాల ని అధికారులకు తెలిపారు. వైద్య సేవలకు అంతరాయం కలుగ కుండా అవసరమైన మందులను సిద్ధం చేసుకోవాలని ఆసుపత్రి వైద్యాధికారులను ఆదేశించారు.

# ప్రజా సంఘాల హక్కులను హరించే ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి




మాట్లాడుతున్న మహిళా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థి, ప్రజా సంఘాల హక్కులను హరించే ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ మహిళా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కర్నూలు జిల్లా మహిళా ఐక్యవేదిక ప్రధాన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను బటయకు రాకుండా చేయాలన్న కుట్రతోనే ప్రభుత్వం ఇలాంటి నియంతృత్వ పోకడలతో ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. ఎన్నికల ముందు నారా లోకేష్ విద్యార్థి, ప్రజాసంఘాల ప్రతినిదులతో మాట్లాడుతూ సమస్యలపై గట్టిగా పోరాడండి అంటూ అందరిని ప్రోత్సహించి నేడు అధికారంలోకి వచ్చాక నియంతృత్వ ధోరణితో హక్కులను కాలరాస్తూ జారీ చేసిన ఆదేశాలను చూస్తే కూటమి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ పాలనను సాగిస్తుందన్నారు. తక్షణమే ఆర్‌సి నెం. 30/67/2025 ఆదేశాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గత ప్రభుత్వానికి పట్టిన గతే కూటమి ప్రభుత్వానికి కూడా పడుతుందన్నారు. మహిళా ఐక్యవేదిక రాయలసీమ డివిజన్ అధ్యక్షురాలు ఈడిగ భారతమ్మ, జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ, ఉపాధ్యక్షురా లు హుస్సేన్ బి, ఎమ్మిగనూరు, అధ్యక్షురాలు ఎలిశమ్మ, మండల అధ్యక్షురాలు ఈరమ్మ, గోనెగండ్ల మండల అధ్యక్షురాలు ఖాసీం బి పాల్గొన్నారు.

# టిడిపి నాయకులకు ఎమ్మెల్యే బివి పరమార్శ



టిడిపి నాయకులను పరమార్శిస్తున్న బివి

**నందవరం, మేజర్‌న్యూస్ :** హృద్రోగానికి గురైన టిడిపి నాయకులు ఇటీవల వైద్యం చేయించు కుని ఇళ్లకు చేరుకున్న వారిళ్లకు వెళ్లి ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి ఆదివారం పరమార్శించారు. మండల పరిధిలోని గురజాలకు చెందిన ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు చార్లెస్‌ను పరమార్శించిన ఆయన ఆరోగ్యపరిస్థితిపై ఆరా తీశారు. ఇకపై ఆందోళనకు గురికాంకుండా ఒత్తిడి దేనిపై పెంచుకోకుండా ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. ఇబ్బందులు ఉంటే కుటుంబానికి పార్టీ,తాను అండగా ఉంటామని బరోసా ఇచ్చారు. అలాగే నందవరం మండలం మాజీ ఎంపిపి తనయుడు ఎన్. నారాయణ రెడ్డి ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స చేయించుకుని ఇంటికి చేరుకున్న నేపద్యంలో ఆయనను ఇంటికెళ్లి పరమార్శి ంచారు. ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. ఆయన వెంట , ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు అధ్యక్షులు మల్లయ్య, నందవరం మండల పార్టీ అధ్యక్షులు కాశీంవలి , పిఏసిఎస్ చైర్మన్ గాజుల గోపాల్, ముగతి ఈరన్నగౌడు, మాదవరావు దేశాయి, గోవర్ధనరెడ్డి, నాగలదిన్నె డాక్టర్ ఈరన్న, రామకృష్ణారెడ్డి, రాజేష్‌రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం



విరాళం అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ :** నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం నంద్యాల జిల్లా మూలసాగరం వాస్తవ్యులు బుడిగి రామగోపాల్ వారి ధర్మపత్ని సునిత వారి కుటుంబ సభ్యులు రూ.50,001 విరాళాన్ని ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మెన్ పి.వి కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేద పండితులకు అందజేశారు. ఆలయ అర్చకులు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

# డీఈఓ విద్యార్హత పై విచారణ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా విద్యా శాఖ అధికారిగా పనిచేస్తున్న శామ్యూల్‌పాల్ బి.ఈ.డి విద్యా అర్హతపై విచారణ చేపట్టి సమగ్ర నివేదిక ఇవ్వాలని రాష్ట్ర విద్యా శాఖ కమీషనర్ విజయ రామరాజు ఆదేశాలు జారీ చేశారని పాఠశాల విద్యాకమీషనర్ మెమో నెం. ఈఎస్‌ఈ02-12/243/2025-ఈఎస్‌టి 2-సిఎస్‌ఈ, ద్వారా పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, కడప వారిని ఆదేశించినట్లు తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రధాన కార్యదర్శి యం.వి శేషపణిరాజ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్య కమీషనర్ విడుదల చేసిన జిల్లా విద్యా శాఖాధికారి పదోన్నతులకు అర్హులైన అసిస్టెంట్ డైరెక్టర్‌ల సీనియారిటి జాబితాలో శామ్యూల్‌పాల్‌కి బిఇడి విద్యార్హత లేదని పేర్కొన్నారు. తర్వాత అధికారికంగా ఆయన స్వయంగా సంతకం చేసిన ఉత్తర్వులలో కూడా యస్ శామ్యూల్‌పాల్ తన విద్యార్హత కేవలం బి.ఎగానే పేర్కొన్నారు. జిల్లా విద్యా శాఖ గౌరవ ప్రతిష్టలు దెబ్బతినకుండా ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని కోరడంతో వారు స్పందించి విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. విద్యార్హతల ఆరోపణల విచారణలో అపార అనుభవం ఉన్న ప్రస్తుత పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, కడప, తక్షణమే ఈ ఆరోపణలపై సమగ్రంగా నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను బహిర్గతం చేసి జిల్లాలో విద్యాశాఖ ప్రతిష్టలను కాపాడాలని కోరారు.

# విజయవాడ విమాన వేళలను మార్చండి

- కర్నూలు ఎయిర్‌పోర్టు నుండి ప్రతి రోజూ విమానాలు నడపండి
- వేళలు మార్చితే ప్రయాణీకులు పెరిగే అవకాశం
- ముఖ్యమంత్రి చంద్రబాబును కోరిన న్యూ కర్నూలు జిల్లా అభివృద్ధి సొసైటీ

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కర్నూలు-విజయవాడ మద్య ప్రస్తుతం నిర్వహిస్తున్న విమాన సర్వీసు వేళలను రాజధానికి ఒకే రోజులో వెళ్లి వచ్చేందుకు వీలుగా మార్చాలని కోరుతూ న్యూ కర్నూలు డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ కె.తిరుపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ఎన్ ఖాద్రి, డాక్టర్ పి.రమేష్‌బాబు, డాక్టర్ వీరభద్రారెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు లేఖ రాశారు. ప్రస్తుతం సాయంకాలం కర్నూలు-విజయవాడ మధ్య విమానాలు నడుస్తున్నాయని, ఇది అనుకూలమైన సమయం కాదని వారు తెలిపారు. కర్నూలు నుండి విజయవాడకు ఉదయం 7 గంటలకు, విజయవాడ నుండి కర్నూలుకు సాయంత్రం 7 గంటలకు నడిపితే సమయానుకూలంగా ఉంటుందని, రాయలసీమ ప్రజలు రాష్ట్ర రాజధానికి వెళ్లి రావడం సులువుగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ప్రయాణ వేళలను మార్చడం వల్ల రాజధానిలో రాత్రి బస చేయాల్సిన అవసరం తప్పుతుందని వారు తెలిపారు. ఉదయాన్నే విజయవాడ వెళ్లి మళ్లీ రాత్రికి కర్నూలుకు చేరుకోవడం సులభమవుతుందని వారు పేర్కొన్నారు. అలాగే ప్రతి రోజూ విజయవాడకు విమాన సర్వీసులు నడపాలని వారు కోరారు. ప్రతి రోజూ విమాన సర్వీసులు నడపడంతో పాటు సమయాలను మార్చితే ప్రయాణీకుల నుండి డిమాండ్ కూడా పెరుగుతుందని వారు పేర్కొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**- 56 మోటర్ సైకిళ్లు, 27 మద్యం బాటిళ్లు, 30 లీటర్ల నాటుసారా స్వాధీనం**

**- జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**



వాహనాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా ఆదివారం పలు పోలీసు స్టేషన్‌ల పరిధిలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. నంద్యాల వన్ టౌన్ పరిధిలోని బైటిపేట, త్రీ టౌన్ పరిధిలోని దేవనగర్‌లలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధృవ పత్రాలు లేని 23 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలో టిడ్‌కో గృహాల ప్రాంతాల్లో, కొలిమిగుండ్ల పరిధిలోని మీర్జాపురంలో సరైన ధృవపత్రాలు లేని 8 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. డోన్ సబ్ డివిజన్ పరిధిలో జలదుర్గం, ఎన్.రాచర్ల, అవుకు, ప్యాపిలిలో 26 మోటర్ సైకిళ్లు, 27 మద్యం క్వార్టర్ బాటిళ్లు, 30 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. అనుమానితులు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లను తనిఖీ చేశారు. వారి వేలిముద్రలను మొబైల్ సిస్టమ్ చెక్ డివైజ్ ద్వారా పరిశీలించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని అన్నారు. అలాగే సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

**- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రౌడీషీటర్లు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీషీటర్లకు, నేర చరిత్ర కలిగిన వారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో జీవించి నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నిండు వర్షంలో మేళతాళాల వద్ద 1993-94 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** మేళతాళాలు, మంగళ వాయిధ్యాలు, కోలాటాల మధ్య యర్రగుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మయ సమ్మేళన కార్యక్రమంను ఆదివారం యర్రగుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అప్పటి హెడ్‌మాస్టర్ కిట్టమ్మ, ఉపాధ్యాయులు, స్థల దాత అయిన సత్తార్ రామిరెడ్డిలను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుంటూ జ్ఞాపకలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను మేళతాళాల మధ్య ఊరేగింపు నిర్వహించారు.

# గుర్తుతెలియని శవం లభ్యం



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు తాలుక పోలీస్‌స్టేషన్ పరిధిలోని నంద్యాల రోడ్డులో తాంద్రపాడు గ్రామ సమీపంలో గుర్తు తెలియని శవం లభ్యమైనట్లు తాలుక పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆదివారం సాయంత్రం 4గంటల సమయంలో తాంద్రపాడు గ్రామస్తులు గుర్తుతెలియని శవం పడి ఉందని తాలుక సిఐ శ్రీధర్‌కు సమాచారం ఇచ్చారని వారు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ పీరయ్య తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని చుట్టుపక్కల వారిని విచారించారు. మృతుడి వయసు 45-50సం॥ల మద్యలో ఉండవచ్చని, మృతుడి జేబులో కర్నూలు నుండి జమ్మలమడుగుకు కొన్న రెండు టికెట్లు ఉన్నాయని, తాంద్రపాడు వద్ద బస్సు దిగినట్లు సమాచారం. దీనిపై పూర్తి విచారణ చేపడుతున్నట్లు ఎస్ఐ పీరయ్య తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించామన్నారు. ఎవరైనా గుర్తిస్తే తాలుక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిఐ కోరారు.

# రోడ్డుకు గ్రావెల్ వేయించిన ఎస్సై



**హొళగుంద, మేజర్ న్యూస్:** స్థానిక బస్టాండ్ నుండి వాల్మీకి సర్కిల్ వరకు చినుకులు స్టడీగా మారిన ప్రధాన రోడ్డుకు ఎస్ఐ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామాలను వేయడం జరిగింది. ప్రతిసారి రోడ్డు మొత్తం బురదమయమై వాహనదారులు, విద్యార్థులు, రైతులు, ప్రజ లు తిరిగి ప్రధాని రోడ్డు చాలా ఇబ్బందికరంగా మారింది.ఆ దృశ్యా న్ని చూసి ఎస్ఐ స్పందించారు. వెంటనే ట్రాక్టర్లు జేసిబి సోదరులు ప్రజా నాయకుడు తోక వెంకటేష్ ద్వారా స్థానిక బస్టాండ్ నుండి వాల్మీకి సర్కిల్ వరకు స్వచ్ఛందతో దాదాపు 150 ట్రిప్పులు గ్రావెల్ వేసి గుంతల పూడ్చివేత కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భం గా ఎస్సై దిలీప్ కుమార్ గురజాల, పోలీసు సిబ్బంది మరియు ట్రాక్టరు, జేసిబి సోదరులకు హొళగుంద మండల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తోక వెం కటేష్, అబ్దుల్ సుభాన్, తోక తిరుమల, ఖాదర్ బాషా, వలి బాషా, గిరి, తుంబళం సిద్దప్ప, బుడ్డన్న, ట్రాక్టరు, జేసిబి సోదరులు తదితరు లు స్వచ్ఛందంగా పాల్గొని సేవలను అందించారు.

# రోడ్లపైనే వర్షపునీరు

**- రోడ్లు ఉన్నాయా..?లేవా..? తెలియని పరిస్థితి**

**- ప్రజలకు వాహనదారులకు తప్పని ఇబ్బందులు**





**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి ప్రధాన రహదారి అయిన రైల్వేస్టేషన్ నుండి రంగప్పగడ్డువరకు ఉన్న రోడ్లపై పెద్దెత్తున వర్షపునీరు నిల్వ ఉండడం జరుగుతుంది. చిన్నపాటి వర్షానికైనా గుంతలు ఎడ్డ రోడ్లపై నీళ్ళు నిల్వ ఉండడంతో అసలు రోడ్లు ఉన్నాయా...? లేవా..? అన్న అనుమానం ప్రజలు, వాహనదారులు వ్యక్తుంచేస్తున్నారు. ముఖ్యంగా పంచాయితీ కార్యాలయం ముందు, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా వర్షం పడితే పెద్దెత్తున నీళ్ళు నిలిచిపోతున్నాయి. దీనితో ప్రజలు, వాహనదారులు ఎటునుంచి వెళ్ళాలో, ఎటుపోతే ఎక్కడపడిపోతామో.. అనే భయం..భయంతో వెళ్ళడం జరుగుతుంది. ఇలా ఎన్నో సంవత్సరాల నుండి రోడ్లపై వర్షపునీరు నిల్వ ఉన్నా.. అప్పటికి మాత్రం నిల్వఉన్న నీటిని తొలగించి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. ప్రధాన రహదారిపై ఇంతపెద్దగుంతలు, వర్షపునీళ్ళు నిల్వ ఉండడంతో బయటి నుంచి వచ్చే ప్రజలు, వాహనదారులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు.

సూర్య www.suryaa.com



# శ్రీకృష్ణుడి జన్మవృత్తాంతం పై కెవిఆర్ విద్యార్థులు అద్భుత ప్రదర్శన

**– విద్యార్థులను అభినందించిన టీజీ వెంకటేష్**



**కర్నూలు జడ్పి, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరంలోని వెంకటరమణ కాలనీలో జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా నిర్వహించిన పోటీలలో కెవిఆర్ పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడి జీవిత వృతంతం గురించి, సంవర్ణ శ్రీకృష్ణుడి జీవిత చరిత్రను అద్భుత ప్రదర్శన చేశారు. ఇంత అద్భుత ప్రదర్శన కనబరిచినందుకు కెవిఆర్ పాఠశాల విద్యార్థులను కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ తదితరులు ప్రథమ బహుమతిని అందచేశారు. విద్యార్థులను, పాఠశాల యాజమాన్యం వారిని, డాన్స్ టీచర్ అబ్జాల్, ఆర్ట్ టీచర్ బోయ శేఖర్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కెవిఆర్ పాఠశాల ప్రిన్సిపల్ సాదు శ్రీనివాసరెడ్డి తమ పాఠశాల విద్యార్థుల అద్భుత ప్రదర్శనకు ప్రథమ బహుమతి రావడం చాలా సంతోషకరమని, ఇందుకు ఎంతో కృషి చేసిన డాన్స్ ఉపాధ్యాయుడు అబ్జాల్, ఆర్ట్ మాస్టర్ బోయ శేఖర్, విద్యార్థులకు సహకారం అందించిన ఉపాధ్యాయులందరికి అభినందనలు తెలిపారు. అద్భుత ప్రదర్శన ఇవ్వడం జరిగిందని అక్కడికి విచ్చేసిన ప్రజలు, పేరెంట్స్, గెస్టులు, విద్యార్థులు తదితరులు చర్చించుకుంటున్నారు.

# యాగంటి ఉమామహేశ్వరులను దర్శించుకున్న కర్నూలు జాయింట్ కలెక్టర్



**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి వారిని ఆదివారంనాడు కర్నూలు జాయింట్ కలెక్టర్ శ్రీమతి నవ్య దర్శించుకున్నారు. వారు ఆలయానికి చేరుకోగానే ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు శేష వస్త్రాలను అందజేశారు. ఈ.ఒ పాండురంగా రెడ్డి, యాగంటిపల్లె మౌళీశ్వర రెడ్డి, ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళ బ్యాగ్‌లో 4తులాల నగలు చోరీ



మహిళను అనుసరిస్తున్న మహిళ దొంగలు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** తెలంగాణ రాష్ట్రం క్యాతూరు గ్రామానికి చెందిన విమలమ్మ అనే మహిళ బ్యాగులో 4తులాల బంగారం చోరీకి గురైనట్లు 4వ పట్టణ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు విమలమ్మ క్యాతూరు నుండి కూతురు దగ్గరకు వెళ్లేందుకు కర్నూలుకు వచ్చి కర్నూలులోని ఆర్టీసి బస్టాండ్‌లో రేగడ గూడూరుకు వెళ్లేందుకు ఆర్టీసి బస్సు ఎక్కింది. ఆమె బ్యాగును బస్సులో పైన ఉంచి కింద కూర్చొని ఉండగా కర్నూలుకు చెందిన ఇద్దరు గుర్తుతెలియని మహిళలు బ్యాగును దొంగలించుకుని వెళ్లారు. బ్యాగులో 4తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయని పోలీసులు తెలిపారు. బాధితురాలు విమలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 4వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వెంటనే స్పందించిన పోలీసులు ఆర్టీసి బస్టాండ్‌లోని సిసి ఫుటేజ్ ఆధారంగా అనుమానితులైన కర్నూలుకు చెందిన షేక్ ఫరీదా, ఖాజాబీలను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

**కొలిచే వారికి కొంగు బంగారం**

# దిబ్బల సోమేశ్వర స్వామి

- ఈనెల 18న స్వామి వారి రథోత్సవం
- ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముమ్మరంగా ఏర్పాట్లు




**హాలహర్వి, మేజర్ న్యూస్:** కొలిచేవారికి కొంగుబంగారంగా భక్తుల కోరికలను తీర్చే దేవుడుగా ప్రసిద్ధిగాంచారు. నియోజకవర్గ పరిధిలోని హాలహర్విమండలం గూళ్యం గ్రామం సమీపన వేదావతి నది ఒడ్డున వెలసిన శ్రీ దిబ్బల సోమేశ్వర స్వామి భక్తుల సహకారంతో విశేష పూజలు అందుకుంటూ, ఈ దేవాలయం దినదిన అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రాంతాన్ని అమరావతి పట్టణంగా పిలిచేవారని పురాణాలు చెబుతున్నాయి. శ్రీ దిబ్బల సోమేశ్వర స్వామి ఆలయం పురాతన కాలము నాటిది. ఈ ఆలయము నందు శిలాస్ శాసనాలు ఉన్నాయి. శ్రీ దిబ్బ లింగేశ్వర స్వామి, శ్రీ సోమేశ్వర స్వామి, శ్రీ వీరభద్రేశ్వర స్వామి, మాణిక్య దేవి, కాణిక్య దేవి తో పాటు ఎదురుగా బసవేశ్వర స్వామి, సంతాన వరుడైన నాగేంద్ర స్వాములు విగ్రహాలు కొలువై ఉన్నారు. ఇక్కడ స్వామివారికి భక్తిశ్రద్ధలతో పుష్పాలతో అభిషేకం చేస్తే స్వామి వారి నుంచి అలంకరించిన పుష్పాలు కింద పడితే భక్తుల కోరికలు తీరుతాయని నమ్మకం. ఈ స్వామివారిని దర్శించుకున్న భక్తులకు మానసిక ప్రశాంతత, ఆరోగ్య ప్రశాంతత కలుగుతుందని భక్తుల నమ్మకం. పూర్వం దిబ్బల సోమేశ్వర దేవాలయం నందు, గూళ్యం గ్రామంలో వెలిసిన శ్రీ శరణ గాదలింగేశ్వర స్వామి వారు నాగ సర్పాల మధ్య ధ్యానం చేసి శ్రీ దిబ్బల సోమేశ్వర స్వామి నుండి వరాలు పొందినట్లు పురాణ గాథలు వినిపిస్తున్నాయి. ఈ దేవాలయము నందు సంతానం లేని దంపతులు స్వామివారిని దర్శించి, నాగేంద్ర స్వామి వద్ద వడి బియ్యం ఉంచితే తమ కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. శ్రావణమాసం సందర్భంగా నాలుగో సోమవారం దిబ్బల సోమేశ్వర స్వామి రథోత్సవం భక్తశ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటారు. స్వామివారికి అభిషేకం, రుద్రాభిషేకం, ఆకు పూజ, పంచామృత అభిషేకం, గంగి పూజ, గణపతి పూజ, అనంతరం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా రథోత్సవానికి ఆలయ కమిటీ సభ్యులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఆలయానికి చేరుకోవాలంటే హలహర్వి మండలం గూళ్యం గ్రామం నుంచి, అమృతాపురం గ్రామము నుంచి స్వామివారి దేవాలయానికి రోడ్డు సౌకర్యం కలదు. కావున భక్తులు రథోత్సవానికి ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు.

# సూర్య కళ కల్చరల్ ఆధ్వర్యంలో మృదంగం, కూచిపూడి నృత్యాలు

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ ః** శ్రీ సూర్య కళ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రముఖ మృదంగ విద్వాన్ డాక్టర్ గోపవరం రామచంద్రన్ సంస్మరణ సభలో భాగంగా సంగీత కార్యక్రమం మృదంగం శిష్య ప్రసితులచే ప్రత్యక్ష మృదంగ విన్యాసము, కూచిపూడి నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమానికి బుధవారపేట శ్రీ టౌన్ సిఐ శేషయ్య, తెలుగు బాష రాష్ట్ర అధ్యక్షులు జెఎస్ ఆర్కే శర్మ, బిజెపి రాష్ట్ర నాయకుడు బివి సుబ్బారెడ్డి, టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్యలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. అలాగే గీతాంజలి చిన్నారుల నృత్య ప్రదర్శనలకు గీతాలు, బృందా కచేరి జరిగింది.




# భాజాపా పట్టణ, మండల కన్వీనర్‌గా దయాసాగర్

**– బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తా**



**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** కర్నూలు జిల్లాలో భాజాపా మండల అధ్యక్షులు, కన్వినర్ల నియామక చేపట్టింది. ఇందులో బాగంగా ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన దయాసాగర్‌కు ఎమ్మిగనూరు మండల, పట్టణ కమిటి కన్వినర్‌గా బాద్యతలు అప్పగించారు.ఇటేవలనే టిడిపిని వీడి భాజాపాలో చేరిన దయాసాగర్ భాజాపా జిల్లా కార్యదర్శిగా నియమితులు అయిన విషయం తెలిసిందే. ఎమ్మిగనూరు పట్టణ, మండలంలో తన సామాజిక వర్గం బలంగా ఉండటం గుర్తించిన పార్టీ పెద్దలు బాద్యతలను మరింత పెంచినట్టు కనిపిస్తుంది. ఇదిలా ఉండగా పేదలకు మేలు జరిగే బాజాపాను ఎమ్మిగనూరు ప్రాంతంలో బలోపేతం చేసేందుకు తనకు అప్పగించిన బాద్యతలతో సమర్థవంతంగా నిర్వర్థిస్తానన్నారు దయాసాగర్ .. తనకు ఇంత పెద్ద బాద్యలను అనతికాలంలో అప్పగించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాదవ్‌కు, జిల్లా అధ్యక్షులు రామకృష్ణకు కృతజ్ఞతలు తెలపుతున్నా అన్నారు. అలాగే ఎమ్మిగనూరు మండల పార్టీ అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులుగా జట్టప్ప, గోనెగండ్ల మండల అధ్యక్షలుగా మునిస్వామిగౌడు, కన్వినర్‌గా వెంకటహరి, నందవరం మండలాధ్యక్షులగా రాజశేఖర్‌స్వామి, కన్వినర్‌గా ఉశేనప్పయాదవ్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# కొత్తూరు సుబ్రమణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా జడ్జి హరినాథ్



జడ్జి దంపతులకు స్వామి వారి చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా పాణ్యం మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన ప్రముఖ శైవక్షేత్రం శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి జిల్లా జడ్జి పివి హరినాథ్, కమలాదేవి దంపతులు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఆదివారం ఆలయానికి చేరుకున్న జడ్జి దంపతులకు ఆలయ ఈఓ రామకృష్ణ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు నారాయణ శర్మ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డిలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. హరినాథ్ కుటుంబ సమేతంగా శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వార్లకు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆశీర్వాద మండపంలో జడ్జి దంపతులకు స్వామి వారి శేష వస్త్రాలు, శాలువా, పూలమాలలు, స్వామి వారి చిత్రపటం, లడ్డు ప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది నాగేశ్వర్ రావు, అర్చకులు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కిద్మత్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో..ఆపరేటివ్ సొసైటీ సేవలు అభినందనీయం

**– రాష్ట్ర హజ్‌కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీఖాన్**




మాట్లాడుతున్న రాష్ట్ర హజ్‌కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీఖాన్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కిద్మత్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని రాష్ట్ర హజ్‌కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీఖాన్ అన్నారు. నగరంలోని ఈడెన్ గార్డెన్స్‌లో కిద్మత్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఆద్వర్యంలో నిర్వహించిన సపోర్టర్స్ మీట్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సొసైటీ తరపున ముస్లిం మైనార్టీలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. ఈ రుణాలు చిరు వ్యాపారాలు చేసుకునే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. సొసైటీ సేవలను అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రుణగ్రహీతలు తమ వ్యాపారాభివృద్ధితో పాటు పిల్లల చదువు, నైపుణ్యాభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. అప్పుడే వారి భవిష్యత్తు బాగుంటుందని చెప్పారు. సొసైటీ మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

# స్వామిత్వ సర్వేను పరిశీలించిన ఇంఛార్జ్ ఎంపీడీవో



**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :** మండల కేంద్రం బండి ఆత్మకూరులో జరుగుతున్న స్వామిత్వ సర్వేను ఇన్చార్జి ఎంపీడీవో రామక్రిష్ణ వేణి ఆదివారం పరిశీలించారు. గ్రామ కంఠంలో ఉన్న ప్రభుత్వ,ప్రవేటు ఖాళీ స్థలాలతో పాటు ఇళ్లను కొలతలు వేసి ప్రతీ ఇంటికి ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.సాధారణంగా గ్రామ కంఠంలో ఉన్న ఇంటికి సంబంధించిన పత్రాలు ఉండవు స్వామిత్వ సర్వే ద్వారా సర్వే చేసి ఇల్లు తో పాటు ఖాళీ స్థలాలు పడిపోయిన ఇల్లు అన్నింటిని ప్రత్యేక నంబర్ ను కేటాయిస్తారు. సంబంధిత యజమానికి ధ్రువీకరణ పత్రము సర్వే పూర్తి అయిన వెంటనే ఇవ్వడం జరుగుతుందని,దీని ప్రధాన ఉద్దేశ్యము.భూముల రీ సర్వేలో భాగంగా పొలాలను వచ్చేసి సర్వేయర్లు ఇండ్లను వచ్చేసి ఇంజనీరింగ్ సహాయకులు కొలవడం జరుగుతుంది. బండి ఆత్మకూరు మండలంలో ప్రధానంగా భోజనం ఈర్నపాడు, కడమలకాల్వ, నారాయణపురం, పార్నపల్లి, పెద్దదేవలాపురం, రామాపురం ,సంత జుటూరు గ్రామాల యందు స్వామిత్వ సర్వే కార్యక్రమం జరుగుతుంది. బండి ఆత్మకూరులో నిర్వహించిన సర్వేలో ఇన్చార్జి ఎంపీడీవో రామకృష్ణ వేణి తో పాటు పంచాయతీ కార్యదర్శి అక్బర్ సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలకు కేరాఫ్ వెంకటేశ్వర్లు





నామినేటెడ్ పదవులకు జారీ అయిన నకిలీ పత్రం

- జిల్లా కేంద్రమే నకిలీ అడ్డా
- విస్తు గొలుపుతున్న పత్రాలు
- వెంకటేశ్వర్లు అక్రమార్కునికి కాదేది అనర్హం
- ప్రజా ప్రతినిధుల సిఫారస్ పత్రాలు ఒకవంతు
- నామినేటెడ్ పోస్టులకు సిఫారస్‌లు మరోవంతు
- నకిలీ ఆధార్‌కార్డులు - నకిలీ డ్రైవింగ్ లైసెన్స్‌లు
- వైద్యులను వదలని వైనం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నకిలీ సిఫారస్ పత్రాల సృష్టి కర్త వెంకటేశ్వర్లు అక్రమార్కులు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి పేరుతో టీటీడీ దర్శనం నకిలీ సిఫారస్ పత్రంతో వెలుగు చూసిన వెంకటేశ్వర్లు అక్రమాలు పోలీసుశాఖను నివ్వెర్ర పరుస్తున్నాయి. నకిలీ పత్రాలకు వెంకటేశ్వర్లు కేరాఫ్ అడ్రస్‌గా కనిపిస్తున్నారు. నంద్యాల జిల్లా కేంద్రాన్ని వెంకటేశ్వర్లు అడ్డాగా మార్చుకున్నారు. పోలీసులు విచారణను వేగవంతం చేశారు. వెంకటేశ్వర్లు స్వగ్రామంతోపాటు నంద్యాలలోని ఆయన కార్యాలయంలో సోదాల్లో నకిలీ పత్రాలు పెద్ద ఎత్తున బయట పడ్డాయి. వెంకటేశ్వర్లు అక్రమానికి కాదేది అనర్హంగా కనిపిస్తుంది. ప్రజా ప్రతినిధుల సిఫారస్ పత్రాలు ఒకవంతయితే చివరకు నామినేటెడ్ పోస్టులకు ప్రజా ప్రతినిధుల సిఫారస్ పత్రాలుగా మరో వంతుగా కనిపిస్తున్నాయి. నకిలీ ఆధార్‌కార్డులతోపాటు నకిలీ డ్రైవింగ్ లైసెన్స్‌లను పోలీసులు గుర్తించారు. చివరకు వెంకటేశ్వర్లు వైద్యులను వదలలేదు. వైద్యుల పేరుతో ఇబ్బడి ముబ్బడిగా మెడికల్ సర్టిఫికేట్లను వెంకటేశ్వర్లు అందించారు. పోలీసుల సోదాలు విచారణలో వెలుగు చూస్తున్న ఆసక్తికరమైన అంశాలపై మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది.

నంద్యాల జిల్లాలోని వెలుగోడు మండలం గుంతకందాల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు అక్రమాలకు అక్కడే బీజం పడింది. విద్యావంతుడైన వెంకటే శ్వర్లు ముందుగా స్వగ్రామం నుంచే తన నకిలీ పత్రాలను సృష్టించడం మొదలు పెట్టాడు. ముందు గా ఒక ప్రైవేట్ ఫైనాన్స్‌లో గృహోపకరణాలు కంతు వారిగా ఇప్పిస్తానని గుంతకందాలతోపాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలను మభ్య పెట్టి ఆధార్‌కార్డు లను తీసుకున్నారు. వారికి వస్తువులను ఇప్పించి వసూళ్ళకు పాల్పడ్డాడు. ఈ వ్యవహారం అప్పట్లో వెలుగులోకి రావడంతో గ్రామస్తులు గట్టిగా మందలించి వదలిపెట్టారు. అక్కడి నుంచి తన మకాంను నంద్యాలకు మార్చాడు. బైర్మల్ వీధిలో ఒక ఇంటిని అద్దెకు తీసుకొని అక్కడనే నకిలీ పత్రాలను తయారు చేసే మిషనరీలను ఏర్పాటు చేసుకున్నాడు. అవసరం కోసం తన వద్దకు వచ్చే ఎవరిపనికైనా నకిలీ సిఫారస్ పత్రాలను ఇవ్వడం మొదలు పెట్టారు. తిరుమల తిరుపతి దర్శనం పత్రాలను రూ. 2 వేలకే అందించడంతో ఆయనను ఆశ్రయించే వారి సంఖ్య అంతకంతకు పెరుగుతూ వచ్చింది. కూటమి ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల కోసం ఆశావాహులకు ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధుల లెటర్ ప్యాడ్‌లను నకిలీవి తయారు చేస్తూ వచ్చాడు. 10వ, ఇంటర్ తదితర నకిలీ సర్టిఫికేట్లను గుర్తించారు. నకిలీ ఆధార్‌కార్డు, నకిలీ డ్రైవింగ్ లైసెన్స్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

చివరకు ప్రభుత్వ ఉద్యోగులు సెలవుల కోసం ఆయా శాఖలకు అందించే మెడికల్ సర్టిఫికేట్లను నకిలీవి తయారు చేసి విద్యార్థులకు, ఉద్యోగస్తులకు పెద్ద ఎత్తున అందించినట్లు బయట పడింది. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలతో నంద్యాల ఎఎస్పీ మంద జావలి ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. సీఐ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి గుంతకందాల, నంద్యాలలోని వెంకటేశ్వర్లు కార్యాలయంతోపాటు ఒక మీ సేవ కేంద్రంలో సోదాలు నిర్వహించారు. వెంకటేశ్వర్లు కార్యాలయంలో పెద్ద ఎత్తున నకిలీ పత్రాలను గుర్తించారు. వెంకటేశ్వర్లు నుంచి నకిలీ పత్రాలను తీసుకున్న వారి వివరాలను సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. వెంకటేశ్వర్లు నుంచి నకిలీ పత్రాలను పొందిన వారు వాటిని ఎందుకు ఉపయోగించారు. తదితర అంశాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. పోలీసుల విచారణలో బయట పడుతున్న అక్రమాలు రాబోయే రోజుల్లో మరిన్ని ముపులు ఇరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

- కూటమి నాయకులు
- వందలాది ట్రాక్టర్లతో అన్నదాత సుఖీభవ రైతుల భారీ కృతజ్ఞత ర్యాలీ



**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** కూటమి నాయకుల ఆధ్వర్యంలో.. అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ధి పొందిన రైతులు ఆదివారం ఆదోని పట్టణంలో భారీ ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానం నుంచి ప్రారంభమై ర్యాలీ పట్టణంలో కొనసాగింది. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, టిడిపి పార్టీ నియోజకవర్గ పరిశీలకులు సుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, జనసేన పార్టీ ఇంచార్జ్ మల్లప్ప, గుడిసె కృష్ణమ్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక అన్నదాతలకు అండగా నిలిచిందన్నారు. రూ. 3వేల నుంచి రూ. 4వేలకు పెన్షన్ల పెంపుతో అవ్వ తాతలు ఆనందంగా ఉన్నారని తెలిపారు. ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం నగదు జమచేయడంతో ఆ కుటుంబం మొత్తం సంతోషంగా ఉందన్నారు. రైతుల ఖాతాలో రూ. 20వేలు నగదు జమతో అన్నదాతలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. తాజాగా స్త్రీ శక్తి పథకం కింద సీఎం చంద్రబాబు మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణాలను కల్పించారని తెలిపారు. ఇలా.. ఒకటి కాదు రెండు కాదు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి రాష్ట్ర ప్రజలందరికీ కూటమి ప్రభుత్వం ఎంతో భరోసానిచ్చిందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లపాటు రాక్షస పాలన కొనసాగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచడానికే ఐదేళ్లు సమయం తీసుకుందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలను వైసిపి ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. అంతకుము నుపు ర్యాలీలో 'థాంక్యూ సీఎం, పీఎం' అంటూ అక్షర ఆకారంలో రైత న్నలు ట్రాక్టర్లతో తమ సంఘీభావాన్ని తెలియజేసి ఎన్డీఏ కూటమి ప్రభు త్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. టిడిపి, జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే జరిమానా తప్పదు

- 47 మందికి కౌన్సిలింగ్, రూ. 2,01,400లు జరిమానా
- ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తా

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ** అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మందా జావళి ఆల్ఫోన్స్ సూచనలతో నంద్యాల ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో మైనర్ డ్రైవింగ్ నియంత్రణలో భాగంగా ఆదివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తా మాట్లాడుతూ 47 మంది మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడినట్లు తెలిపారు. స్టేషన్‌లో తల్లిదండ్రుల సమక్ష్యంలో మైనర్లకు కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు రూ. 2,01,400లు జరిమానా విధించినట్లు తెలిపారు. మరోసారి మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న మైనర్లు వాహనాలు నడిపినట్లు గుర్తిస్తే వాహన యజమానులు, తల్లిదండ్రులపై కఠిన చర్యలకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలకై ఎప్పటికప్పుడు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# గుంతలరోడ్లలో బస్సు కదలనంది..!

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో బస్సుకు అంతరాయం ఏర్పడి నడిరోడ్డులో మొరాయించి నిలిచిపోయింది. ఆదివారం కర్నూల్ నుండి ఎమ్మిగనూర్ కు వెళ్లే ఎమ్మిగనూరు డిపోకు చెందిన ఏపి 21జెడ్ 0747నంబర్ గల బస్సు ఉదయం 9:30గంటల సమయంలో బెళగల్ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయల వద్దకు రాగానే ఒక్కసారిగా బస్సుకు అంతరాయం ఏర్పడి ఎంతకీ స్టార్ట్ కాలేకపోయింది. కొంత సమయం తరువాత బస్సులోని ప్రయాణికులు, అక్కడే వున్నా కొంతమంది స్థానికుల సాయంతో బస్సును కొంతదూరం నెట్టుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనికి ప్రధాన కారణం పెద్ద పెద్ద గుంతలుగా మారిన రోడ్లు ప్రధాన కారణం అని ఎక్కడ గుంత ఉందో ఎక్కడ రోడ్డు ఉందో అర్థం కావడం లేదని డ్రైవర్ ఆరోపించారు. మండలంలో ఇలా రోజు ఎక్కడో ఒక్కచోట బస్సులకు అంతరాయం ఏర్పడుతుంది. ఈ రోడ్డులో ప్రయాణం ఒక్క నరకంలా మారిందని ప్రయాణికులు తెలిపారు. ఆర్‌అండ్ బి అధికారులు, ప్రభుత్వాలు చొరవ తీసుకొని బెళగల్ వయా ఏమ్మిగనూరు వెళ్లే ప్రధాన రహదారిని నిర్మించాలని ప్రజలు, ప్రయాణికులు ప్రభుత్వానికి, ఆర్‌అండ్ బి అధికారులకు విజ్ఞప్తి చెస్తున్నారు.




సూర్య



# వెల్దుర్తి మండలాన్ని కర్నూలు జిల్లాలోనే కలపాలి

**మాజీ మండలాధ్యక్షులు బొమ్మన దశరథ రామిరెడ్డి**



**వెల్దుర్తి మేజర్ న్యూస్:** జిల్లాల విభజన నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా పత్తికొండ నియోజకవర్గం ఆదోని జిల్లాకు వెళుతున్నట్లు సోషల్ మీడియాలలో వస్తున్న కథనాలు నిజంకాకుడదని వెల్దుర్తి మండలాన్ని కర్నూలు జిల్లాలోనే కొనసాగించాలని వెల్దుర్తి మండల మాజీమండలాధ్యక్షులు బొమ్మన దశరథరామ రెడ్డి అన్నారు. వెల్దుర్తి మండలం కర్నూలు జిల్లాలో వెనుకబడిన మండలాలలో ప్రథమ స్థానంలో ఉందని ఎటువంటి పరిశ్రమలు లేక రైతులకు నీటి వసతి లేని వ్యవసాయ భూములు ఎక్కువగా ఉండడంతో పరిస్థితి చాలా దారుణంగాఉందని ఇటువంటి పరిస్థితులలో కర్నూలు జిల్లా నుండి వెల్దుర్తి మండలాన్ని ఆదోని జిల్లాకు మారిస్తే వెల్దుర్తి మండలం మరింత వెనుకబాటు గురవుతుందని బొమ్మను దశరథ రామి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.వెల్దుర్తి మండలానికి ఆదోని దాదాపుగా 120 కిలోమీటర్ల దూరం వుందని కర్నూల్ కేవలం 30 కిలోమీటర్ల దూరంలో ఉందని కర్నూలు జిల్లాలోనే వెల్దుర్తిని కొనసాగించడమే సరియైనదని కానీ ఆదోని జిల్లా అని అంతదూరం కలపడం వెల్దుర్తి మండల ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారుతుంది కనుక ఎటువంటి పరిస్థితుల్లోనూ వెల్దుర్తిని కర్నూలు జిల్లాలోనే కొనసాగించాలని త్వరలోనే సంబంధిత అధికారులను మరియు నాయకులను కలిసి వెల్దుర్తి మండల ప్రజల ఆవేదనను వారికి తెలియజేస్తామని వెల్దుర్తి మండల ప్రజల ఆవేదన అర్థం చేసుకోవాలని వెల్దుర్తి మండలాన్ని ఎటువంటి పరిస్థితుల్లో కర్నూలు జిల్లాలోనే ఉంచాలని లేకపోతే తీవ్రస్థాయిలో ఉద్యమం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల మాజీ మండలాధ్యక్షుడు బొమ్మన దశరథరామిరెడ్డి మరియు మండల ప్రజలు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయండి

**ప్రతి ఒక్కరూ సహకరించాలి**

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో ఈనెల 27 నుండి 31 వరకు జరగనున్న శ్రీ గణేష్ ఉత్సవాలను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ తాలూకా అధ్యక్షు డు ఆవుల విజయభాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం సాయం త్రం ఈ ఏడాది గణేశ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాల నిర్వ హణపై



నిర్వహించిన ఉత్సవ కమిటీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఇలాంటి ఉత్సవాల నిర్వహణలో వీహెచ్పీ, ఆర్ఎస్ ఎస్లకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ ఏడాది ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రముఖ న్యాయవాదులు నీలకంటేశ్వరం, బోరెడ్డి లక్ష్మిరెడ్డి, మురళీధర్‌గౌడ్, సహాయ కార్యదర్శి రామాచారి, ప్రధాన కార్యదర్శి గ్యాస్ పుల్లయ్య, వీరాంజనేయులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని శారదా విద్యానికేతన్ పాఠశాల యందు 1998 సంవత్సరం నందు పదవ తరగతి చదివిన విద్యార్థులు పట్టణంలోని ప్రథమ నంది ఆలయ సమీపంలోని గాయత్రి మాత గుడి ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 1984లో కీ.శే పాండురంగారావు నెలకొల్పిన ఈ విద్యాలయం ప్రస్తుతం లేనప్పటికీ అప్పటి ఉపాధ్యాయులు విద్యార్థులు తమ మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.. కార్యక్రమంలో అప్పటి పాఠశాల ఉపాధ్యాయులు శేష ఫణి, అన్నెం శ్రీనివాస రెడ్డి, షేక్షావలి, హబీబుల్లా, గోపాలకృష్ణ, మధుసూదన్, సీతా కుమారి తదితరులు పాల్గొని తమ విద్యార్థులు వ్యాపార ,ఉద్యోగ రంగాల్లో విశేషంగా రాణించడం అభినందనీయమని కొనియాడారు. అలాగే సమాజంలో సేవా కార్యక్రమలలో చురుగ్గా పాల్గొనాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. పాఠశాల కరస్పాండెంట్ పాండురంగారావు కుటుంబీకులను, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా



పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వివిధ వృత్తి ఉద్యోగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఉమా, సుబ్బలక్ష్మి, వెంకటలక్ష్మి, పద్మప్రియ, సంధ్య ,సుధీర్ అశ్వద్ధామ ,నిజాంఖాన్ ,షఫీ తదితరులు పాల్గొన్నారు.చాలాకాలం తర్వాత తమ మిత్రులను కలుసుకోవడంతో పాటు చక్కటి బోధనతో తమను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను సత్కరించుకోవడం ఆనందంగా ఉందని విద్యార్థులు పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# కెమికల్ ఫ్యాక్టరీ నిర్మాణంపై విచారణ చేపట్టాలి

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండలంలోని తంగడంచ గ్రామ రెవెన్యూ పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా ఓ కెమికల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వీటిపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టాలని సిపిఎం నాయకులు పక్కిరి సాహెబ్, కర్ణ, గోపాలకృష్ణలు డిమాండ్ చేశారు. ఆదివారం తంగడంచ రెవెన్యూ పరిధిలో నిర్మిస్తున్న ఆధ్వ అగ్రిక్రాస్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని సిపిఎం బృందం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఆధ్వ అగ్రిక్రాస్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరు మీద కెమికల్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నట్లు తమ దృష్టికి రావడంతో పరిశీలించడానికి వెళ్లగా ఫ్యాక్టరీ వారు తమను అడ్డుకోవడం జరిగిందని అన్నారు. ఫ్యాక్టరీ నిర్మించేందుకు అనుమతులు ఉన్నాయా అని అడిగితే అనుమతులు ఉన్నాయి మీరు వెళ్లిపోండి అంటూ దౌర్జన్యం చేస్తున్నారని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి ఫ్యాక్టరీని సందర్శించి భవిష్యత్తులో ఎలాంటి ఉత్పత్తులు తయారు చేస్తారు, నిరుద్యోగులు ఎంత మందికి ఉపాధి కల్పిస్తారు, తదితర విషయాలను బహిర్గతం చేయాలని కోరారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ నిర్మాణాన్ని అడ్డుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**ఆస్పరి, మేజర్ న్యూస్ :**

భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి, జిల్లా సమితి సభ్యులు తిమ్మయ్యలు పేర్కొన్నారు. ఆదివారం సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ 28వ రాష్ట్ర మహాసభలు ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో ఆగస్టు 23నుంచి 25వరకు జరుగుతాయన్నారు. ఈ మహాసభలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై దేశ సమైక్యత సమగ్రత కోసం విభజన హామీల అమలు కోసం, పెండింగ్ ప్రాజెక్టులు, పారిశ్రామిక అభివృద్ధి, విద్యార్థి యువజన శ్రామిక, అభివృద్ధి, విద్యార్థి యువజన శ్రామిక మహిళ దళిత మైనార్టీ సమస్యలపై ఉద్యోగ ఉపాధ్యాయ పరిష్కారం కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వారు వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు ఆంజనేయ, ఉరుకుందప్ప, వీరేష్, సీపీఐ పట్టణ కార్యదర్శి హనుమంతు, సీపీఐ నాయకులు రంగప్ప, గోవిందు, నల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

# నిండు వర్షంలో 1993-94 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** మేళతాళాలు, మంగళ వాయిధ్యాలు, కోలాటాల మధ్య యర్రగుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మయ సమ్మేళన కార్యక్రమంను ఆదివారం యర్రగుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అప్పటి హెడ్‌మాస్టర్ కిట్టమ్మ, ఉపాధ్యాయులు, స్థల దాత అయిన సత్తార్ రామిరెడ్డిలను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుంటూ జ్ఞాపకలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను మేళతాళాల మధ్య ఊరేగింపు నిర్వహించారు.

# పిజిఅర్ఎస్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-మండల తహశీల్దార్ వి. వెంకటలక్ష్మీ**



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండల ప్రజలు పిజిఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకువాలని తహశీల్దార్ వెంకటలక్ష్మి సూచించారు.మండలంలో ప్రజాసమస్యల పరిష్కరం కోసం ప్రతి సోమవారం ప్రభుత్వ కార్యాలయలు తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయల యందు మండల అధికారులు ప్రజాసమస్యల పరిష్కర వేదిక నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజనుండి దరఖాస్తులను స్వీకరించి పరిష్కారం చూపెదరు.కావున ఈ కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల తహశీల్దార్ వి. వెంకటలక్ష్మి సూచించారు.

# పత్తికాయలు రాలకుండా నివారణ చర్యలు తీసుకోవాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :**



కుళ్లిపోతున్న పత్తి కాయలు

ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా పత్తి పొలంలో పత్తి చెట్లకు ఉన్న పత్తి కాయలు రాలిపోతున్నాయని అందుకుగాను నివారణ చర్యలు చేపట్టాలని ఏడీఏ మహుమ్మద్ ఖాద్రీ కోరారు. ఆయన రైతులు సూచనలు సలహాలు ఇచ్చారు. ముందుగా వీటి నివారణకు పోటాషియం నైట్రేట్ 5 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. తరువాత ప్లానోఫిక్స్ 1 మిల్లీ లీటర్ను 5లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేయాలన్నారు. కాయలు కుళ్లు నివారణకు కాపర్ అక్సిక్లోరైడ్ 3 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలుపుకొని పిచికారి చేయాలని సూచించారు.

# వర్షాలకు కూలుతున్న మట్టి మిద్దెలు

**హొళగుంద,మేజర్‌న్యూస్:** విస్తారంగా కురుస్తున్నా వర్షాల కారణంగా మండలంలోని మట్టి ఇండ్లు కూలుతున్నాయి. మండల పరధిలోని సమ్మతగేరి గ్రామానికి చెందిన కావలి గాదిలింగప్ప మట్టి ఇల్లు కూలి పడింది.దింతో బాధితుడు గాదిలింగప్ప స్వల్పంగా గాయపడి ప్రాణాలతో బయట పడ్డారు.మట్టి ఇల్లు కూలడంతో వంటసామాగ్రి.దుస్తులు,ఇరవై వేల రూపాయిల నగదు,మంచం పూర్తిగా దెబ్బతిని నష్టం కలిగిందని చెప్పారు.బాధితుడిని ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



కూలిన ఇల్లుతో బాధితుడు

# నేడు ప్రజా సమస్యల ఫిర్యాదు వేదిక

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నట్లు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మున్సిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ధరఖాస్తు ఏ దశలో ఉందో తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నెంబరు 1100కు ఫోన్ చేయాలని తెలిపారు. అలాగే అర్జీదారులు మీకోసం.ఏపీ.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్‌ల పరిధిలో ఉన్న పోలీసు స్టేషన్‌లలో పోలీసులు రౌడీ షీటర్లు, నేర చరిత్ర గలవారు, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కౌన్సిలింగ్ ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. రౌడీ షీటర్లు, నేర చ రిత్ర గలవారు, చెడు నడత కలిగిన వ్యక్తులు సత్ప్రవర్తనతో మెలగాలని పోలీసులు సూచించారు. నేర ప్రవృత్తికి స్వస్తి పలికి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలిపారు. నిరంతరం మీపై నిఘా ఉంటుందని తెలిపారు. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## తుగ్గలి మండలంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**తుగ్గలి, మేజర్ న్యూస్ :**



మండల కేంద్రమైన తుగ్గలి రామ లింగపల్లె మామిళ్ళ కుంట జొన్నగిరి తదిత గ్రామాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆది వారం తుగ్గలిలో శ్రీకృష్ణుడు పల్లకి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తులు చిన్నపిల్లలు మహిళలు గోపిక వేషాలు వేసి ప్రజలను ఆకర్షించారు శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఆదివారం అన్నదానం కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క నిర్వహ ణ సభ్యులు ఆర్ఎంపి ధను మంగలి వెంకటేశు శేఖర్ చెన్నయ్య విశ్వనాథ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త మృతి..కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**పాములపాడు,మేజర్‌న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని భానుముక్కల గ్రామంలో జీవన్ అనే కార్యకర్త అనారోగ్యం కారణంగా మరణించారు. ఆదివారం నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య భానుముక్కల గ్రామం చేరుకొని పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బండ్లమూరి వెంకటేశ్వరరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాలిక్ బాబా సంస్థాన్ అధ్యక్షుడిగా ఐ. వెంకటేశ్వర్లు



**డోన్,మేజర్ న్యూస్ :** డోన్ పట్టణంలోని శ్రీశ్రీ మాలిక్ బాబా సంస్థాన్ కమిటీ అధ్యక్షుడిగా రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు ఐ. వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆమేరకు ఆదివారం జరిగిన మాలిక్ బాబా సంస్థాన్ సర్వసభ్య సమావేశంలో బాబా భక్తులు, భజన బృందం సభ్యులు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఐ. వేంకటేశ్వర్లు, ఉపాధ్య క్షుడిగా ఎం.చలపతిరావు, ప్రధాన కార్యదర్శిగా అడ్వకేట్ నరసింహులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ మాలిక్ బాబా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** పాలకొల్లు పట్టణంలోనిఎస్. కన్వెక్షన్ సెంటర్ నందు రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె వివాహ నిశ్చితార్థ వేడుకకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సహచర మంత్రులు నారా లోకేష్ , అనగాని సత్యప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, గుమ్మడి సంధ్యారాణితో కలిసి కాబోయే వదూవరులను ఆశీర్వదించారు.



**నూతన వధూవరులకు బొకే అందజేస్తున్న దృశ్యం**

## పరిసరాల పరిశుభ్రత మన బాధ్యత

**- తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్**



**కర్నూలు టౌన్, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ అన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా స్థానిక నంద్యాల చెక్ పోస్ట్ సమీపంలో ఉన్న శ్రీకృష్ణుని దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. వేలాది భక్తులు హాజరై శ్రీకృష్ణ భగవానునికి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం నిర్వహించిన అనంతరం దేవాలయ పరిసరాల్లో పేరుకు పోయిన భోజనాల ప్లేట్లు, గ్లాసులు, ఇతరత్రా పదార్థాలను ప్రభాకర్ యాదవ్ స్వయంగా శుభ్రం చేశారు. పండుగ నిర్వహణ పట్ల ఎంత బాధ్యతగా వ్యవహరించామో, పరిసరాల పరిశుభ్రత పట్ల అంతే బాధ్యతగా వ్యవహరించడమే తమ ఉద్దేశ్యమని ప్రభాకర్ యాదవ్ అన్నారు.

## లారీ బోల్తా డ్రైవర్ కు తీవ్ర రక్త గాయాలు



**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మంగంపల్లి బస్ స్టేజి సమీపంలో శనివారం రాత్రి హైదరాబాదు నుండి బెంగళూరు వైపు వెళ్తున్న లారీ అదుపుతప్పి కింద పడడంతో తెలంగాణ రాష్ట్రం, వనపర్తి జిల్లా, పెబ్బేరు మండలం, బూడిదపాడు గ్రామానికి చెందిన డ్రైవర్ ఆంజనేయులు తలకు బలమైన గాయం కావడంతో ఆయనను మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్ లో కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించినట్లు 108 సిబ్బంది పైలెట్ ఉస్మాన్ భాష తెలిపారు.

## రాహుల్ గాంధీని విమర్శించే అర్హత జగన్‌కు లేదు

**ప్రజాస్వామ్య పరిరక్షణకు రాహుల్ గాంధీ పాటుపడుతున్నారు**
**ఓటును బిజెపి అధికార దాహానికి దుర్వినియోగం అవుతుంటే**
**ప్రశ్నించ లేక మోడీకి బానిసగా మారిన వై.ఎస్ జగన్**
**నంద్యాల పాణ్యం నియోజకవర్గ నుంచి 20 కుటుంబాలు**
**కాంగ్రెస్‌లో చేరిక**
**నంద్యాల డిసిసి అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ యాదవ్**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** రాహుల్ గాంధీని విమర్శించే అర్హత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి లేదని,ప్రజాస్వామ్య పరిరక్షణకు రాహుల్ గాంధీ పాటుపడుతున్నారని, ఓటును బిజెపి అధికార దాహానికి దుర్వినియోగం అవుతుంటే ప్రశ్నించ లేక మోడీకివైఎస్ జగన్మోహన్ రెడ్డి బానిసగా మారారని నంద్యాల డిసిసి అధ్యక్షుడు లక్ష్మి నరసింహయాదవ్ అన్నారు. ఆదివారం కర్నూలు చెక్ పోస్ట్ సమీపంలో నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు లక్ష్మినరసింహ యాదవ్ స్వగృహంలో నంద్యాల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు దాసరి సుమిత్ర ఆధ్వర్యంలో నంద్యాల మరియు పాణ్యం నుంచి దాదాపుగా 20 కుటుంబాలు నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు మరియు ఏఐసీసీ సభ్యులు జెంగిటి లక్ష్మి నరసింహ యాదవ్‌సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోచేరారు. ఈ సందర్భంగా నంద్యాల డిసిసి అధ్యక్షులు లక్ష్మినరసింహ యాదవ్ ను నంద్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు దాసరి సుమిత్ర శాలువాతో సన్మానించి,రాఖీ కట్టారు. ఈ సందర్భంగా లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూ రాజ్యాంగం మనకిచ్చిన వజ్ర ఆయుధం లాంటి పవిత్రమైన ఓటు బిజెపిఅధికార దాహానికి దుర్వినియోగమవుతుందన్నారు. ఒక పూట కూడాతిండి దొరకని పేదవాడికైనాలక్షలకోట్లు ఉన్న ధనవంతుడికైనాఓటు దగ్గర సమానమే అన్నారు. ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు అని, రాహుల్ గాంధీని అర్హత జగన్ కు లేదన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు రాహుల్ గాంధీ పోరాటం చేస్తుంటే జగన్మోహన్ రెడ్డి నరేంద్ర మోడీ దగ్గర బానిసగా ప్రశ్నించలేని ఒక ప్రతిపక్ష నేతగా మిగిలిపోయారని ఓట్లు చోరీ పై రాహుల్ భారీ పెద్ద ఎత్తున యుద్ధం చేస్తుంటే మద్దతు ఇవ్వాల్సింది పోయి జగన్మోహన్ రెడ్డికి ఓట్ల చోరీ పై చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీతో కలిసి పోరాటం చేయాలని అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించలేని జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఎదిగిన మీరు నేడు కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వాన్ని విమర్శిస్తుంటే దయ్యాలు వల్లించినట్లు ఉందన్నారు.

## వెల్దుర్తిలో ఏపీయూడబ్ల్యూజే 69వ వార్షికోత్సవం



**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ణంలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 69వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా జర్నలిస్టు సోదరులందరూ ఘనంగా ఈసందర్భంగా వెల్దుర్తి ప్రభుత్వ వైద్య శాలలో ఏపీయూడబ్ల్యూజే మండల అధ్యక్షులు షేక్. అమీర్ అధ్యక్షతన పత్తికొండ నియోజకవర్గం ప్రధానకార్యదర్శి ఆర్. చంద్రశేఖర్ రావ్, మండల కమిటీ సభ్యులు, వైద్యులు డాక్టర్. శృతి చేతుల మీదుగా రోగులకు పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణి చేశారు. అనంతరం అనాధలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే కమిటీ మెంబర్లు రాజశేఖర్, దస్తు, మరెన్న, తాజ్ బాబా,ఈశ్వరయ్య,నజీర్, రాజు, అశోక్,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకడుబూరులో ఏపీడబ్ల్యూజే ఆవిర్భావదినోత్సవం

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామంలో స్థానిక ఫ్రైజ్ క్లబ్ వద్ద ఏపీయూడబ్ల్యూజే అవిర్భావ దినోత్సవం స్థానిక మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన రాష్ట్ర టిడిపి తెలుగు రైతు విభాగం అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి. మండల ఎస్ఐ నిరంజన్ కుమార్ రెడ్డి హాజరై. ఏపీయుడబ్ల్యూజె జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ పాత్రికేయులు అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారదులుగా పని చేస్తున్నారనివారన్నారు. అంతేకాకుండా పాత్రికేయులు వారి హక్కుల సాధనకై నిరంతర పోరాటాలు కొనసాగించాలని సూచించారు. అలాగే ఏపీయూడబ్ల్యూజే విలేకరుల హక్కుల సాధన



కోసం నిరంతర పోరాటం చేస్తున్నాదని వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో తాలూకా సీనియర్ పాత్రికేయులు బోగ్గుల ఈరన్న. పుల్లయ్య. ఎలీయాస్. భీమన్న. లింగమూర్తి. మల్లికార్జున. మీసేవా అంజినయ్య. ఎంజి. నరసన్న రామన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జక్కుల వారి వివాహ వేడుక..

**వివాహానికి హాజరైన ప్రముఖులు**



**నంద్యాల టౌన్.మేజర్ న్యూస్ :** ఆదివారం ఆర్కే కన్వెన్షన్ సెంటర్‌లో మిడుతూరుకు చెందిన లెక్చరర్ జక్కులనాగేశ్వరరావు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ నళినికుమారుడు ప్రణయ్ , ప్రణీతల వివాహం ఘనంగా జరిగింది. ఈ పెళ్ళి కార్యక్రమంలో ప్రముఖులు, ప్రముఖ నాయకులు అధికారులు సన్నిహితులు, మిత్రులు బంధువుల మధ్య అంగ రంగ వైభవంగా వివాహ వేడుక జరిగినది. ఈ వివాహానికి మిడుతూరుమండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ లోకేశ్వర్ రెడ్డి ఎమ్మార్వోలు పుల్లయ్య, రామాంజనేయులు రిటైర్డ్ఎమ్మార్వో రాజశేఖర్ బాబు సిఐ మద్దయ్య ఆచారి, జక్కుల రమణయ్యయాదవ్. ఆర్ ఆదినారా



యణ యాదవ్ డిప్యూటీ ఎమ్మార్వో సత్యనారాయణ ప్రణీత యాదవ్ ప్రణవి దంపతులను ఆశీర్వదించడానికి ఈ పెళ్లిలో సందడి చేశారు. పెళ్లికి వచ్చిన వారు వధూవరులను ఆశీర్వదించారు.

## అన్నమయ్య విగ్రహానికి శిలామండపం ఏర్పాటు

**★పార్కుల్లో విగ్రహాలు ఏర్పాటు**

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు – కర్నూలు బైపాస్ రహదారిలో అన్నమయ్య కూడలి ( వై జంక్షన్ ) నందు వెంకటసాయి దేవాలయం ఆద్వర్యంలో అన్నమయ్య విగ్రహానికి శిలామండపం నిర్మాణం చేపట్టారు. ఎంతో అహల్లాదాన్ని పంచే విదంగా మండపం నిర్మాణంతో భక్తిబావన పునికిపుచ్చుకోనుంది. అక్కడే ఎమ్మిగనూరు మున్సిపల్ రంగులు , హంగులు నపింపిన ఐ లవ్ ఎమ్మిగనూరు విద్యుత్ కాంతుల బోర్డు , శిలా మండపంలో వై జంక్షన్‌కు ఒత్తకళ సంతరించుకుంటుంది. అలాగే పెద్దపార్కు, చిన్న పార్కుల్లో శివుని ప్రతిమలను ఏర్పాటు చేశారు. హంసను కట్టడం, రంగులు అద్దడంతో పార్కుల్లో కొత్త కల నెలకుంది.



సూర్య
www.suryaa.com

సోమవారం | 18 ఆగస్టు 2025

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

- ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు
- జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం
- ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కలెక్టర్ రంజిత్ భాషా
- కీర్తన అనాథాశ్రమంలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, అన్నదాన కార్యక్రమం
- సీనియర్ జర్నలిస్టులకు సన్మానం


సీనియర్ జర్నలిస్టుని సన్మానిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్ న్యూస్ :** సమాజంలో జర్నలి స్టుల పాత్ర కీలకమైనదని ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కలెక్టర్ రంజిత్ భాషా అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) 69 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని వెంకటర మణ కాలనీ లో ఉన్న కీర్తన ఆనాధాశ్రమం లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్. రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ఎంపీతో పాటు పాణ్యం ఎమ్మెల్యే, కలెక్టర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా ఏపీయూడబ్ల్యూజే పతాకాన్ని సీనియర్ జర్నలిస్టు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్ వెంకట సుబ్బ య్య ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో ఈ సభలో ముఖ్య అతిధులు మాట్లా డుతూ జర్నలిస్టులు ప్రజలకు, ప్రభు త్వాని కి వారధి లాంటి వారన్నారు. సమాజం లోని మారుమూల ప్రాంతంలో ఏమి జరిగినా ప్రభుత్వాల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. అలాగే సమా జంలో ప్రజలను పట్టి పీడిస్తున్న సామాజిక రుగ్మతలపై ప్రజల్లో చైతన్యం నింపేందుకు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. అయినా సమాజంలో ఇంకా అవినీతి, అక్రమాలు, అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయ న్నారు. వాటిపై ప్రజలను చైతన్యం చేయా ల్సిన అవసరం మీడియా పై ఉంద న్నారు. ప్రధానంగా జిల్లా కేంద్రంలో ఇంత వరకు ప్రెస్ క్లబ్ లేకపోవడం అనేది విచారకరమ న్నారు. ప్రస్తుతం తాత్కాలిక ప్రెస్ క్లబ్‌కు రెండు రూముల ఇచ్చామని, శాశ్వత ప్రెస్ క్లబ్ కు కూడా పరిశీలిస్తామని చెప్పారు. అలాగే జగన్నాథగట్టులో జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాలకు సరైన రోడ్లు, మౌలిక



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా


మాట్లాడుతున్న ఎంపి నాగరాజు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు

సదుపాయాలు లేవని, ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని, తప్పకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే చాలా మంది జర్నలిస్టుల కు ఇళ్ళ స్థలాలు లేవని, ప్రభుత్వ జీవో రాగానే అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి కృషి చేస్తామని చెప్పారు. 69 ఏళ్లుగా ఒక యూనియన్ పనిచేస్తుంది అంటే.. ఎంతో చరిత్ర ఉంటుందని, అంతటి చరిత్ర కలిగిన యూనియన్ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. జర్నలిస్టులను ఐక్య పరచడంలో, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో ఏపీయూడబ్ల్యూజే ముందుంద న్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు అభి నందనలు తెలిపారు. అనంతరం 69వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను అనాథపిల్లల మధ్య కట్ చేశారు. పిల్లలకు అన్నప్రసాద వితరణ చేశారు. అనంతరం సీనియర్ ఫోటో జర్నలిస్టు ఆంజనేయులు, సీనియర్ వీడియో జర్నలిస్టు చాంద్ భాష ను ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ ఘనంగా సత్కరించారు. అలాగే ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ ను ఏపీయూడబ్ల్యూజే జిల్లా, రాష్ట్ర నాయకులు ఘనంగా సత్కరి ంచారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడ బ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోరంట్ల కొం డప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్, జిల్లా ఉపా ధ్యక్షుడు దస్తగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, వీడియో జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు స్నేహాల్, సీనియర్ జర్నలిస్టులు శ్రీకాంత్, నాయకులు మల్లికార్జున, హరి, ఫయాజ్, ఇంతియాజ్, సుధాకర్, ఫోటో జర్నలిస్టు యూనియన్ నాయకులు సుధా కర్, అంజి, వీడియో జర్నలిస్టులు సురేష్, రెడ్డి, చెన్నయ్య, రఫీ, మద్దిలేటి, బాబు, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో జాతీయ స్థాయికి వెళ్లడం అభినందనీయం

**- మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్**



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** కరాటే పోటీల్లో జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన దినేష్ ను మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ఆదివారం అభినందించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఢిల్లీలో నిర్వహించిన కరాటే క్రీడకు ఎంపిక కావడమే కాకుండా, అక్కడ దినేష్ గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో జాతీయస్థాయిలో దినేష్ గోల్డ్ మెడల్ సాధించడం కర్నూలు జిల్లాకే గర్వకారణం అన్నారు. నిరంతర కృషి పట్టుదల ఉంటే క్రీడలలో రాణించవచ్చనే దానికి దినేష్ ఉదాహరణ అని ఆయన అన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వం తో పాటు, మానసిక ఉల్లాసం కూడా ఉంటుందని ఇందువల్ల చదువు, క్రమశిక్షణ అలబడు తుందని టీజీ వెంకటేష్ అన్నారు. స్వాతంత్రదినోత్సవ సందర్భంగా ఆగస్టు 15న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ నిర్వహించిన అట్ హోమ్ కార్యక్రమానికి దినేష్‌ను ఆహ్వానించడం క్రీడాకారులకు లభించే గౌరవమని అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకుడు జగదీష్, రాంబాబు, డేవిడ్, ఆరిఫ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలలో అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు



**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణ శివార్లలోని పి. చింతకుంట గ్రామ సమీపంలోని టిడ్కో గృహ సముదాయంలో ఆదివారం టౌన్ పోలీసులు కార్డెన్ సర్చ్ ఆపరేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు డి.ఎస్.పి ప్రమోద్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడులలో అనుమానాస్పద ఇళ్లలో పోలీసులు విస్తృత సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్ఐ షేక్ నగీనా మీడియాతో మాట్లాడుతూ టిడ్కో గృహాలలో ఇటీవల అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తమకు సమాచారం అందింది అన్నారు. ఈ మేరకు తాము తమ సిబ్బంది తో కలిసి ఇక్కడ సోదాలు నిర్వహించగా ..చాలా ఇళ్లలో ఇంటికి సంబంధం లేని లబ్ధిదారులు ఎక్కువగా నివసిస్తున్నట్లు బయటపడిందన్నారు. లబ్ధిదారులు కాకుండా కొత్త వ్యక్తులకు ఇళ్లను అద్దెకు ఇస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ షేక్ నగీనా హెచ్చరించారు. ఈ మేరకు ఈ సమాచారాన్ని మున్సిపల్ కార్యాలయ అధికారుల దృష్టికి కూడా తీసుకొని వెళ్తామని లబ్ధిదారులు కాని వారిని ఇళ్లలో నుండి ఖాళీ చేయించేందుకు కూడా చర్యలు తీసుకుంటామని ఎస్సై నగీన వివరించారు. ఈ సోదాలలో సిరివెళ్ల సిఐ దస్తగిరి బాబు, ఏఎస్సైలు వహాబ్, రాంభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇంటి స్థలాల అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్తాం

- రాష్ట్రంలోనే బలమైన యూనియన్ ఏపీయూడబ్ల్యూజే
- సేవా కార్యక్రమాల్లో నంద్యాల జిల్లా కమిటీ
- నంద్యాల జిల్లా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్
- నంద్యాలలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



అన్నదానం చేస్తున్న ఎన్ఎండి ఫిరోజ్



నంద్యాల సర్వజన ఆసుపత్రిలో అన్నదానం చేస్తున్న ఎపియూడబ్ల్యూజే నంద్యాల జిల్లా కమిటీ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** నంద్యాలలో ప్రతి జర్నిలిస్టులకు ఇంటి స్థలాల ఇచ్చే అంశాన్ని మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్తామని నంద్యాల జిల్లా టిడిపి జిల్లా ప్రధాన కార్యద ర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్క జర్నిలిస్టుకు అక్రిడియేషన్లు వచ్చేలా మంత్రి దృష్టికి తీసుకొని వెళ్తామన్నారు. నంద్యాల జిల్లా ఎపియూడ బ్ల్యుజే కమిటీ సేవా కార్యక్రమాల్లో ముందుంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయుడబ్ల్యూజె) వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని నంద్యాల జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లా సర్వజన ఆసుపత్రిలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన నంద్యాల జిల్లా టిడిపి జిల్లా ప్రధాన కార్యద ర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజె గౌరవ అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులు మధుబాబు, ఉస్మాన్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలం బాబు, సీనియర్ పాత్రికేయులు రమణా రెడ్డిలతో పాటు జిల్లా కమిటి సభ్యులు పాల్గొన్నారు. ఫిరోజ్ మాట్లాడుతూ ఏపీయుడబ్ల్యూజె ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. జర్నలిస్టులకు తామెప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. 68 పూర్తి చేసుకున్న ఏపీయుడబ్ల్యూజె సంఘానికి అభినందనలు తెలిపారు. ఎందరో సీనియర్ పాత్రికేయులు ఈ సంస్థలో ఉండటం వల్ల సంస్థ అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. ఏపీయుడబ్ల్యూజె నాయకులు పట్నంశెట్టి మధు బాబు, చలంబాబు, జనార్ధన్‌రెడ్డి, ఉస్మాన్‌లు మాట్లాడుతూ ఏపీయుడబ్ల్యూజె సంస్థలో పని చేయడం గర్వకారణమన్నారు. విలే ఖరుల అభివృద్ధికి తోడ్పాటు అందించే సంస్థ ఏపీయుడబ్ల్యూజె ఒక్కటే అన్నారు. 1957 ఆగష్టు 17న ఏపీయుడబ్ల్యూజె సంస్థ ఆవిర్భవించిందని, నాటి నుంచి నేటి వరకు ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. జర్నలిస్టులకు అక్రిడేషన్లు, ఇంటి స్థలాలు ఇచ్చి ఇళ్లను నిర్మించి ఇవ్వాలని, అలాగే జర్నలిస్టుల పిల్లలకు విద్యా సంస్థల్లో రాయితీ ఇవ్వాలని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాల కోసం ఏపీయుడబ్ల్యూజె పోరాడుతుందని అన్నారు. జర్నలిస్టులపై దాడులు అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజె నాయకులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.